# న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : ఇతరాలు
సెక్షన్ పరిధి : పౌరహక్కులు
ఉప సెక్షన్ పరిధి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

సంఘంలో గౌరవంగా జీవించే హక్కు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కుగా సుప్రీమ్ కోర్టు పేర్కొంది. జీవితాన్ని సమర్థవంతంగా, పరిపూర్ణంగా, అర్థవంతంగా జీవించటానికి కావల్సినవన్నీ. ప్రాథమిక హక్కులుగా పరిగణించాలని కోర్టు తెలిపింది. ఇవన్నీ ప్రాణ రక్షణ హక్కు కిందకి వస్తాయి. ఉపాధి హామీ చట్టం ద్వారా పని చేసే హక్కు ప్రతి పౌరునికి హక్కుగా ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కూలీల బతుకులకు భద్రత కల్పించడం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ చట్టం కింద ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులకు తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వం పని కల్పించాలి.

## పులంగా న్యాయ వివరాలు

ఈ చట్టం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రాంతాలలో పని చెయ్యటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పెద్దవాళ్ళు ఉన్న ప్రతి కుటుంబానికి, దరఖాస్తు పెట్టిన 15 రోజుల్లోగా పని కల్పించాలి.

ఒక వేళ దరఖాస్తు పెట్టిన 15 రోజుల్లోగా పని కల్పించకపోతే, ప్రతి దరఖాస్తుదారునికి రోజువారీ నిరుద్యోగ భృతి చెల్లించాలి. ఒక ఆర్థిక సంవత్సరంలో మొదటి 30 రోజులకి నిర్ణీత కూలీరేటు 25 శాతానికి, మిగిలిన రోజులకి 50 శాతానికి ఈ నిరుద్యోగ భృతి తగ్గకూడదు.

- కూలీ వేతన చెల్లింపు చట్టం, సమాన కూలీ చట్టం, 1976 ప్రకారం కూలీ నిర్ణయించాలి.
- మనరాష్ట్ర ప్రభుత్వం రూ' 80 కు రోజువారి కూలి రేటు నిర్ణయించింది.
- పని చేసిన తరువాత వారం రోజులకు కూలీ చెల్లిస్తారు (ఎట్టి పరిస్థితులలోనూ 15 రోజులకు మించి ఆలస్యం చేయరాదు).

- దరఖాస్తు చేసుకున్న సమయంలో ఉంటున్న ప్రదేశానికి 5 కిలోమీటర్ల పరిధిలో పని కల్పించలేని పక్షంలో, రవాణా, ఇతర ఖర్చుల కింద కూలీ మొత్తంలో 10 శాతం అదనంగా చెల్లించాలి.
- ప్రస్తుతం నడుస్తున్న పనిలో కూలి కల్పించలేనప్పుడు, కనీసం 50 మంది ఆ పనికి అందుబాటులో ఉన్నప్పుడు మాత్రమే కొత్త పని మొదలు పెడతారు.
- పని జరిగే ప్రదేశంలో తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు, పిల్లల్ని చూసుకోవటం వంటి సౌకర్యాలు కల్పిస్తారు.
- కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లింపు, ప్రమాదంలో చనిపోయిన సందర్భాలలో నష్టపరిహారం చెల్లిస్తారు.
- కాంట్రాక్టర్లు, కూలీల పని తగ్గించే యంత్రాలు ఈ చట్ట ప్రకారం నిషేధం.

<u>చేపట్టే పనుల ప్రాధాన్యత</u>

- నీటి సంరక్షణ, వాన నీటి నిల్వ
- భుమి అభివృద్ధి పనులు
- కరువు నుంచి రక్షణ నిచ్చే పనులు ( చెట్లు నాటడంతో సహా)
- సాగునీటి కాలవలు, చిన్న- సూక్ష్మ స్థాయి సాగునీటి పనులు.
- షెడ్యూల్డ్ కులాలు, తెగల కుటుంబాలకు చెందిన భూములకు సాగునీటి సదుపాయ కల్పన.
- సాంప్రదాయ సాగునీటి వనరుల పునరుద్ధరణ, చెరువుల పూడిక తీయడం.
- వరద నియంత్రణ రక్షణ పనులు, నీరు నిలబడిపోయే ప్రాంతాలలో మురుగు నీరు తీసే పనులు.
- గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల సౌకర్యం.
- ప్రభుత్వం ప్రకటించే ఇతర పనులు.

## పరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షన్ 23 - గ్రామీణ ఉపాధి హామీ పథకం, 2005

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

కార్యక్రమం అమలులో తలెత్తే సమస్యలు మరియు కార్యక్రమం అందించే హక్కులకు సంబంధించిన ఫిర్యాదులను కార్యక్రమం అధికారికి ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదులన్నీ ఒక రిజిష్టరులో నమోదు చేసి, 7 రోజుల్లోగా పరిష్కరించాలి. అవసరమైతే ఫిర్యాదును పై అధికారికి పంపడం జరుగుతుంది.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

ఈ క్రింది విషయాలలో ఫిర్యాదులు చేయవచ్చు.

1. ఉపాధి కల్పించటంలో గ్రామ పంచాయితీ, కార్యక్రమ అధికారి వైఫల్యం
2. నిరుద్యోగ భృతి చెల్లించకపోవడం.
3. చేసిన పనికి కూలీ చెల్లించకపోవడం.
4. పనిజరుగుతున్న ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించకపోవడం.
5. మహిళల పట్ల వివక్షత, మహిళలను వేధించటం.

## తరువాత

ఈ చట్టం దానికి అనుగుణంగా ఏర్పడిన నియమాల ప్రకారం ఎవరైనా తవ విధులను తగిన కారణం లేకుండా చేయకపోతే వెయ్యి రూపాయలకు తక్కువ కాకుండా జరిమానా విధించవచ్చు.

## ప్రత్యామ్నాయ పరిష్కారం

ప్రత్యామ్నాయ పరిష్కారాలు లేవు